# గోపాలా కృష్ణుడు నల్లనా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

శ్రీమతి.బాలసరస్వతి గారి పాట అని సరస్వతిగారు తెలియచేస్తున్నారు

గోపాలా కృష్ణుడు నల్లనా
గోకులములో పాలూ తెల్లనా
కాళింది లో నీరు చల్లనా
పాటా పాడేనూ నా మనసూ ఝుల్లునా
గోపాలా కృష్ణుడు నల్లనా

గోపాలా కృష్ణుడు నల్లనా
మా ముద్దు కృష్ణుని మాటలూ
అవి మంజుల మధు మురళి మూటలు
మా క్షీర సారికల గోలలూ
అవి ఆనందా వారాసి ఓలలు
గోపాలా కృష్ణుడు నల్లనా

మా చిన్ని కృష్ణయ్య లీలలూ
అవి మరువగ రాని చిలిపి చేతలూ
మా పూర్వా పుణ్యాలా మూటలూ
మమ్ము దరి చేర్చా కమ్మని బాటలూ

గోపాలా కృష్ణుడు నల్లన
గోకులము లో పాలూ తెల్లనా
కాళింది లో నీరూ చల్లనా
పాటా పాడేనూ నా మనసూ ఝల్లునా
గోపాలా కృష్ణుడు నల్లనా